## ప్రమాదాలు జరిగితే కానీ స్తంభాలు తొలగించరా..?



ధర్మారం నుంచి ఎండపల్లి వెళ్లే బైపాస్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలు

ధర్మారం నుంచి ఎండపల్లి వెళ్లే ఆర్‌అండ్‌బీ బైపాస్ రహదారిలో ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం ఈ రోడ్డును నిర్మించగా ట్రాన్స్‌కో అధికారులు రోడ్డుకు ఇరు పక్కలకు దూరంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా బీటీ రోడ్డుకు అనుకుని వేశారు. ఈ రోడ్డులో నిత్యం ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళుతూ ఉంటాయి. రాత్రి వేళ్ల ఈ స్తంభాల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాగా ప్రమాదాలు జరిగితే కాని స్తంభాలు తొలగించరా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు రోడ్డుపై ఉన్న స్తంభాలు తొలగించి పక్కకు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

–ధర్మారం, జనవరి 7

# తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తి మరువలేనిది

- వారి త్యాగంతోనే అన్ని పార్టీలు ఏకతాటిపైకి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- నందన గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞతా సభ



పెద్దపల్లిటౌన్: ఉద్యమకారుల కృతజ్ఞతా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, జనవరి 7: తెలంగాణ ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఎన్నటికీ మరువలేనిదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుట విజయరమణారావు పేర్కొన్నారు. ఆదివారం నందన గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులు తమ జీవితాలు ఫణంగా పెట్టి పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఉద్యమకారులపైన ఉన్న కేసులు ఎత్తివేసేందుకు కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం పేదలకు, ఉద్యమకారులకు అండగా ఉంటుందని చెప్పారు. ఉద్యమకారులు ఏకమై కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడ తెలంగాణ ఉద్యమకారుల సంఘం చైర్మన్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఐలయ్యయాదవ్, సురేందర్, రవి, పార్లమెంట్ కన్వీనర్ శంకర్, రాజేశం, నారాయణరెడ్డి, ఆంజనేయరావు, సీనియర్ న్యాయవాది రమేశ్, కృష్ణ, రాజయ్య, భాస్కర్‌యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దపల్లి కమాన్, జనవరి 7 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. టీఆర్‌టీఎఫ్ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడతోనే విద్యాభివృద్ధి సాధ్యమన్నారు. అక్షరాస్యతలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు.కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, జిల్లా శాఖ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రెహమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, మహేందర్, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడం అభినందనీయం



సుల్తానాబాద్ : ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలుపుతున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

ఎలిగేడు, జనవరి 7 : నాణ్యమైన విద్యను అందిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థపై చర్చించారు. ఇక్కడ జడ్పీటీసీ స్వరూప– ప్రకాశ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మహేందర్, ప్రకాశ్‌రావు ఉన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 7: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్‌ను ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్‌కుమార్ ఝా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆర్ఎఫ్‌సీఎల్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఇక్కడ ఆర్ఎఫ్‌సీఎల్ ఉన్నతాధికారులు ఉన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

గోదావరిఖని, జనవరి 7: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ను ఆదివారం దుర్గానగర్‌లోని ఆయన ఇంటి వద్ద ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోచం కలిసి శాలువాతో సత్కరించారు. నాయకులు సాయన్న, తిరుపతి, శ్రీనివాస్, దీటి బాలరాజు ఉన్నారు.

### పత్తి చేనులో కుప్పకూలిన కూలీ

- దవాఖానకు తరలిస్తుండగా మృతి

ముత్తారం, జనవరి 7: పత్తి ఏరేందుకు వెళ్లిన ఓ మహిళా కూలీ చేన్లోనే కుప్పకూలింది. దవాఖానకు తరలిస్తుండగా మార్గంమధ్యలోని మృత్యు ఒడికి చేరింది. ఆదివారం జరిగిన ఈ ఘటనతో లక్కారంలో విషాదం అలుముకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన దాంపెల్లి మల్లమ్మ(55) ఆదివారం అదే గ్రామానికి చెందిన ఓ రైతు చేనులోకి పత్తి ఏరేందుకు వెళ్లింది. తోటి కూలీలతో కలిసి పత్తి తీస్తుండగా ఉన్నట్టుండి ఛాతిలో నొప్పివస్తున్నదని కుప్పకూలిపోయింది. తోటి కూలీల ద్వారా సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు చికిత్స కోసం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూసింది. మల్లమ్మకు భర్త, కొడుకు, కూతురు ఉన్నారు.

### ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

ముత్తారం, జనవరి 7: తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు, అధ్యాపకుల సమస్యల కోసం కృషి చేస్తానని తెలిపారు.

### రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలి

ఓదెల, జనవరి 7: ఓదెల రైల్వే స్టేషన్‌నను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేసినట్లు బీజేపీ నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి తెలిపారు. ఓదెలలో నెలకొన్న సుప్రసిద్ధ మల్లికార్జునస్వామి ఆలయానికి దూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నందున మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.

### కొత్త రేషన్ కార్డులకు ప్రత్యేక దరఖాస్తులు ఇవ్వాలి

కోల్‌సిటీ, జనవరి 7: కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం ప్రత్యేక దరఖాస్తులు ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో రేషన్ కార్డులు లేని వారు వేల సంఖ్యలో ఉన్నారన్నారు. సింగరేణి కార్మికులతో పాటు ఐటీ చెల్లించేవారు, వ్యాపారులు, తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నారని చెప్పారు. వీరంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎలా అర్హులు అవుతారని ప్రశ్నించారు. ప్రజాపాలన సభల్లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే వెబ్‌సైట్‌లో కొత్త రేషన్ కార్డులకు ఆప్షన్ చూపించడం లేదన్నారు. రేషన్ కార్డులు లేని వారికి ఆ పథకాలు వర్తిస్తాయా? అని అధికారులను ప్రశ్నించారు.

### పెద్దపల్లి ఎంపీ టికెట్ మాదిగ వర్గానికే ఇవ్వాలి

కోల్‌సిటీ, జనవరి 7: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి టికెట్ మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని మాదిగ జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వాసంపల్లి ఆనంద్‌బాబు, అక్కపాక సంపత్, సంతోష్‌కుమార్, తిరుపతి, రమేశ్‌బాబు, కిరణ్, శంకర్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. నాలుగైదు దశాబ్దాలుగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి టికెట్ మాల వర్గానికే కేటాయిస్తున్నారని చెప్పారు. ఈసారి జరిగే ఎన్నికల్లో పెద్దపల్లి టికెట్ మాదిగ అభ్యర్థికే కేటాయించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. మాదిగ అభ్యర్థిని నిలబెడితే కలిసికట్టుగా గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

### కార్మికులకు దుస్తుల పంపిణీ

ఓదెల, జనవరి 7: ఓదెలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కళ్యాణి తన పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మార్సీల్లో ఆన్‌లైన్ సేవలు

- విద్యార్థుల వివరాలు, బిల్లుల్లో పారదర్శకత ప్రభుత్వం నిర్ణయం
- పెద్దపల్లి జిల్లాలో 14 సెంటర్లకు 70 కంప్యూటర్లు మంజూరు
- ఇక నుంచి ఎప్పటికప్పుడు వివరాల కంప్యూటరీకరణ
- సీఆర్పీలకు తప్పనున్న తిప్పలు



మంథని ఎంఆర్‌సీ భవనం

పెద్దపల్లి, జనవరి 7 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర సర్కారు, విద్యాశాఖ కార్యాలయాల్లో వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నది. విద్యార్థుల వివరాల నమోదు, పాఠశాలల్లో సౌకర్యాలు, టీచర్ల వేతనాల బిల్లులతో పాటు మధ్యాహ్న భోజనం తయారీ లెక్కల నమోదును సులభతరం చేయడం, పారదర్శక లెక్కల కోసం ఎమ్మార్సీల్లో ఆన్‌లైన్ సేవలు కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని 14 మండల విద్యా వనరుల కేంద్రాలకు 70 కంప్యూటర్లు, 14 ప్రింటర్లను సమకూర్చగా, సీఆర్పీల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

### సద్వినియోగం చేసుకోవాలి..

విద్యార్థుల వివరాలు, తదితర లెక్కల నమోదుకు ఎమ్మార్సీల్లోని సీఆర్పీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఎమ్మార్సీలకు కంప్యూటర్లు, ప్రింటర్లను అందించింది. ఇక నుంచి పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారం కంప్యూటర్లలో నిక్షిప్తం అవుతుంది. సిబ్బంది వీటిని సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలి.



- మాధవి, డీఈఓ పెద్దపల్లి

### 14 కేంద్రాలకు 70 కంప్యూటర్లు, 14ప్రింటర్లు..

విద్యార్థుల వివరాల నమోదు, పాఠశాలలోని సౌకర్యాలు, టీచర్ల వేతనాల బిల్లులతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసే వారి వివరాలు నమోదుకు సీఆర్పీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు, లెక్కలన్నీ పక్కాగా ఉండాలని ప్రభుత్వం ఎమ్మార్సీల్లో ఆన్‌లైన్ సేవలను తెచ్చింది. ఈ క్రమంలో జిల్లాలో 14 ఎమ్మార్సీలు ఉండగా, ఒక్కో ఎమ్మార్సీకి ఐదు కంప్యూటర్ల చొప్పున 70కంప్యూటర్లు మంజూరయ్యాయి. వీటితో పాటు 14 యూపీఎస్‌లు, ఇతర కంప్యూటర్ సామగ్రిని అందజేశారు.



ఎంఆర్‌సీకి చేరిన కంప్యూటర్లు, ప్రింటర్లు ఇతర సామగ్రి

## ఇంటర్ జోడో పోటీలో విద్యార్థుల ప్రతిభ



విజేతలకు బహుమతులు అందజేసి అభినందిస్తున్న కోచ్ రాజమల్లు

ధర్మారం, జనవరి 7: డ్రాగన్ స్క్వాడ్ కుంగుపూ అకాడమీ అధ్వర్యంలో ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో ఆదివారం అకాడమీ కోచ్ రాజమల్లు అధ్వర్యంలో ఇంటర్ జోడో కుంగుపూ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కటాస్ విభాగంలో జిల్లాకు చెందిన కట్ట వినయ్, నడిమెట్ల ఇందిరాప్రియదర్శిని బ్లాక్‌బెల్ట్ సాధించారు. కలర్ బెల్ట్స్ కటాస భాగంలో మనస్విత, సత్యత్రివేద్ చాంపియన్‌షిప్ సాధించారు. విజేతలకు మాస్టర్ రాజమల్లు బహుమతులు పంపిణీ చేశారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పెద్దపల్లి టౌన్, జనవరి 7: పెద్దపల్లి–మంథని ఫ్లైఓవర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని హనుమంతునిపేటకు చెందిన గన్నమనేని ప్రభాకర్‌రావు (55) అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రభాకర్‌రావు ఆదివారం రాత్రి రాఘవపూర్ నుంచి పెద్దపల్లి మీదుగా హనుమంతునిపేటకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందినట్లు పేర్కొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

బిల్డింగ్ అమ్మబడును



★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ సెల్: 9848034203.
NTK-317328

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194


### 17 వరకు 'ప్రజాపాలన' దరఖాస్తులకు అవకాశం

రామగిరి, జనవరి 7: ఆరు గ్యారంటీ పథకాల పొందేందుకు ప్రజాపాలన గ్రామ సభలో ఏదైనా కారణాలతో దరఖాస్తులు సమర్పించలేని వారు ఈ నెల 17 వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన గ్రామ సభలు శనివారంతో ముగిసినప్పటికీ చాలా మంది దరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. దరఖాస్తులు సమర్పించని వారు ఆందోళన చెందకుండా గడువులోగా సమర్పించాలని సూచించారు.

### ప్రశాంతంగా రాత పరీక్ష

రామగిరి, జనవరి 7: సింగరేణి ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో ఖాళీగా ఉన్న 3 షాంప్లింగ్ మజ్దూర్ కేటగిరీ–1 పోస్టుల భర్తీ కోసం ఆదివారం ఎంవీటీసీలో అభ్యర్థులకు నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పోస్టులకు 96 మందికి హాల్ టికెట్లను జారీ చేయగా 79 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణను ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎం రాధాకృష్ణ, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. పరీక్ష ఫలితాలను సాయంత్రం జీఎం కార్యాలయంలో ప్రకటించారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం సీహెచ్ వెంకటరమణ, నాణ్యతా అధికారి బీవీ సత్యనారాయణ, పీఎం రవీందర్, సెక్యూరిటీ అధికారి లక్ష్మీనారాయణ, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, డీవైపీఎం శ్రీహరి, సీనియర్ పీవోలు రాజేశం, మతిన్ హుస్సేన్ ఉన్నారు.

### హీమోఫీలియాపై అవగాహన

పెద్దపల్లి, జనవరి7: హీమోఫీలియా సొసైటీ పెద్దపల్లి చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ పిల్లి ధర్మేందర్ హాజరై హిమోఫిలియా వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం పెద్దపల్లి చాప్టర్ సభ్యుడు మురళీకృష్ణ మాట్లాడుతూ, ఈ వ్యాధికి మందులు ప్రభుత్వ దవాఖానలో ఉచితంగా లభిస్తాయని చెప్పారు. ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో లేవన్నారు.

### సీపీఐ సభ్యత్వాలను పెంచాలి

కోల్‌సిటీ, జనవరి 7: సీపీఐ బలోపేతానికి సభ్యత్వాలను మరింతగా పెంచాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సూచించారు. ఆదివారం భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించిన సీపీఐ నగర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 పార్టీ సభ్యత్వ నమోదు వెంటనే ప్రారంభించాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ , స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీలో ఉంటుందన్నారు. నాయకులు మోహన్, గోవర్ధన్, కనకరాజ్, మల్లయ్య ఉన్నారు.

# శరవేగంగా దరఖాస్తుల కంప్యూటరీకరణ

కోల్‌సిటీ, జనవరి 7: ప్రజాపాలన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను శరవేగంగా కంప్యూటీకరిస్తున్నారు. ఈ నెల 17 లోగా ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రామగుండం బల్దియాలో రెండు రోజులుగా కంప్యూటర్లతో కుస్తీ జరుగుతోంది. ఆదివారం సెలవు రోజు కూడా ఆన్‌లైన్‌లో నమోదు పనులు కొనసాగాయి. నగర కమిషనర్ నాగేశ్వర్ ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. కార్యాలయంలోని సిబ్బందిచే దరఖాస్తుల కంప్యూటరీకరణ గడువులో సాధ్యం కాకపోవచ్చని భావించి జేఎన్‌టీయూ విద్యార్థుల సేవలను వినియోగించుకుంటున్నారు.



కోల్‌సిటీ: రామగుండం బల్దియాలో దరఖాస్తుల కంప్యూటరీకరణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

### ప్రజాపాలన ఆన్‌లైన్ నమోదు ప్రారంభం

ధర్మారం,జనవరి7: మండలంలో గత నెల 28 నుంచి ఈ నెల 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ప్రారంభించారు. ఈ నెల17లోగా ప్రక్రియను పూర్తి చేస్తామని ఎంపీడీవో భీమ జయశీల తెలిపారు.

### జిల్లా పంచాయతీ అధికారి సందర్శన

పెద్దపల్లి రూరల్, జనవరి 7: పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ చేస్తున్న ప్రక్రియను డీపీవో చంద్రమౌళి ఆదివారం పరిశీలించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# కనుల పండువగా అక్షింతల శోభాయాత్ర



పెద్దపల్లి టౌన్: సురభికాలనీలో అక్షింతల వితరణ లో పాల్గొన్న కాలనీవాసులు

పెద్దపల్లి టౌన్, జనవరి 7: పెద్దపల్లిలోనిన 9వ వార్డు, సురభికాలనీల్లో శ్రీరాముడి అక్షింతల వితరణ శోభాయాత్ర ఆదివారం కనులపండువగా సాగిందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ నగర సంచాలక్ చెరుకు మహేశ్ పేర్కొన్నారు. సంఘ సభ్యులు సురేందర్, ఎరుకల రమేశ్, పుట్ట రవి, బెజ్జంకి నరేశ్ పాల్గొన్నారు.

### అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

ఓదెల, జనవరి 7: ఓదెల మండల కేంద్రంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా వచ్చిన శ్రీరాముని స్పర్శ అక్షింతలు ఆదివారం పంపిణీ చేశారు. సర్పంచ్ ఉదయాదేవి, మాజీ సర్పంచ్ మహేందర్, ఉపసర్పంచ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

### ఇంటింటా రాములోరి అక్షింతలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 7: అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలు పట్టణంలోని 48వ డివిజన్ మారుతీనగర్, అడ్డగుంటపల్లి ప్రాంతాల్లో ఇంటింటా పంపిణీ చేశారు. ఇక్కడ బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ సంపత్, శ్రావణ్, శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ పొన్నం విద్యాలక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్

మంథని, జనవరి7: షోటోకాన్ కరాటే ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీభారతి ఫంక్షన్ హాల్‌లో 50 మంది విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. ఇందులో ప్రతిభను చూపిన విద్యార్థులకు 18 జూనియర్ రెడ్, 20 ఎల్లో బెల్ట్ , 6 గ్రీన్, 3 పర్పుల్, 3 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలో అండర్ 17, 35ల కేజీ విభాగంలో బ్రౌంజ్ మెడల్ సాధించిన బేర ఆదిత్య తేజను ఆదివారం సన్మానించారు. అలాగే గ్రేడింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. గ్రేడింగ్ టెస్ట్ షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా మంథని విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ హాజరయ్యారు.

### సింగరేణి నూతన సీఎండీకి శుభాకాంక్షలు

కోల్‌సిటీ, జనవరి 7: సింగరేణి సంస్థ నూతన సీఎండీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బలరాంను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామగుండంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్‌బాబు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అంకితభావంతో సీఎండీ స్థాయికి వచ్చిన బలరాం సింగరేణి సంస్థను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకవెళ్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

### రత్నాపూర్‌లో వికసిత్ సంకల్ప యాత్ర

రామగిరి, జనవరి 7: మండలంలోని రత్నాపూర్‌లో ఆదివారం వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఉజ్వల గ్యాస్, పీఎం ప్రణయ్, పోస్టల్ స్కీమ్స్, గృహ నిర్మాణాల పథకాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ– పీవీ రావు, కేవీకే సాయిల్ సైంటిస్ట్ పిల్లి కిరణ్, యాత్ర ఇన్‌చార్జి సాయికిరణ్, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్లు స్వరూప, విజయలక్ష్మి, గడ్డం సునీత, పంజా సునీత తదితరులు పాల్గొన్నారు.

### ఓదెల వాసికి పీహెచ్‌డీ పట్టా



అశోక్‌కు పీహెచ్‌డీ పట్టాను అందజేస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

ఓదెల, జనవరి 7: ఓదెలకు చెందిన మాటేటి అశోక్ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చైర్మన్ డాక్టర్ సోమనాథ్ చేతుల మీదుగా హైదరాబాద్ జేఎన్‌టీయూలో జరిగిన స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టా తీసుకున్నారు. 'ప్రొ వేసిక్యూలర్ బేస్డ్ కాల్లోయల్డ్ కారియర్స్ ఫర్ ట్రాన్స్‌డెర్మల్ డెలివరీ' అనే అంశంపై జూకంటి రాజు గైడ్ ఆధ్వర్యంలో పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ అవార్డు వచ్చినట్లు అశోక్ తెలిపారు.

### కమాన్‌పూర్ ఆటో యూనియన్ ఎన్నిక

కమాన్‌పూర్, జనవరి 7: కమాన్‌పూర్ ఆటో యూనియన్ ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మట్ట నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా పోల్‌దాసరి సంపత్, ప్రధాన కార్యదర్శిగా మేడ తిరుపతి, సహాయ కార్యదర్శిగా ఎండీ తాజ్, కోశాధికారిగా జంగపల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, సారయ్య, అమీర్, ఓదెలు, పెనుకొండ సతీశ్, శ్రీహరి, కందుల నర్సింగం, శ్రీధర్, బాలు, ఇరుగురాళ్ల రాజు, ఓరుగంటి మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

### కవి మల్లయ్య మహర్షికి సత్కారం

కమాన్‌పూర్, జనవరి 7: ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల కవి సమ్మేళనంలో రొంపికుంటకు చెందిన కవి కూచన మల్లయ్య మహర్షి పాల్గొన్నారు. రాజమహేంద్రవరం రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనకంగా ఈ నెల 5,6,7 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభలో మల్లయ్య మహర్షి 'నిజం లేని యిజాలు' గేయ కవితాగానం చేశారు. దీంతో నిర్వాహకులు మల్లయ్య మహర్షికి ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మహర్షికి స్థానిక కవులు అభినందనలు తెలిపారు.

## నందిమేడారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజ్ఞానయాత్ర

ధర్మారం, జనవరి 7: నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హెచ్ఎం వసంత అధ్వర్యంలో ఆదివారం విజ్ఞాన యాత్రకు వెళ్లారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి , భద్రకాళి ఆలయం దర్శించారు. అనంతరం లక్నవరం లేక్ అందాలను వీక్షించి బోటింగ్ చేశారు. అక్కడ నుంచి సమ్మక్క– సారలమ్మ వన దేవతలను దర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు చారిత్రక ప్రదేశాల గురించి సమగ్రంగా వివరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు దేవరాజ్, శ్రీనివాస్, కరుణాకర్, రజిత అర్పితారెడ్డి, శ్రీకళ, అనురాధ, జమున, వసంత తదితరులు పాల్గొన్నారు.